# సర్వారం పంచాయతీ నిధుల మాయాజాలంపై విచారణకు ఆదేశాలు!




వార్తపై స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి.. సమగ్రంగా పరిశీలించి వాస్తవాలు వెలికితీస్తామని వెల్లడి

సర్వారం పంచాయతీలో నిధుల గుట్టు విప్పేనా?బిల్లులు-వాస్తవ ఖర్చుల మధ్య తేడాలపై ఆరోపణలు.. గ్రామస్థుల్లో నెలకొన్న అనుమానాలపై అధికారుల దృష్టిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామపంచాయతీలో అభివృద్ధి పనుల పేరుతో చేపట్టిన ఖర్చులు, సమర్పించిన బిల్లుల విషయంలో తేడాలు ఉన్నాయంటూ వెలువడిన కథనంపై జిల్లా పంచాయతీ అధికారి బి.అనూష స్పందించారు. పంచాయతీ నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా పరిశీలించి విచారణ జరిపిస్తామని తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు, వాస్తవంగా జరిగిన పనులు, ఖర్చుల వివరాల మధ్య పొంతన లేదని స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా బిల్లుల్లో చూపించిన మొత్తాలకు క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు సంబంధించి తేడాలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బిల్లులపై సమగ్ర పరిశీలన అవసరంపంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత ఎంతో కీలకమని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. బిల్లులు, వౌచర్లు, పనుల అంచనాలు, కొలతల పుస్తకాలు, చెల్లింపుల వివరాలతో పాటు క్షేత్రస్థాయిలో జరిగిన పనులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని వారు కోరుతున్నారు.జిల్లా పంచాయతీ అధికారి బి.అనూష స్పందన..సర్వారం గ్రామపంచాయతీకి సంబంధించిన నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణలు, ప్రచురితమైన వార్తను జిల్లా పంచాయతీ అధికారి బి.అనూష దృష్టికి తీసుకెళ్లగా, విషయాన్ని పరిశీలించి సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. విచారణలో నిధుల వినియోగంలో ఏమైనా అక్రమాలు, అవకతవకలు జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు.

విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి.. ఇప్పటివరకు వచ్చిన ఆరోపణలకు సంబంధించి వాస్తవాలు ఏమిటన్నది అధికారుల విచారణతో తేలనుంది. పంచాయతీ రికార్డులు, బిల్లులు, చెల్లింపుల వివరాలు, క్షేత్రస్థాయి పనులను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదిక రూపొందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజాధనానికి సంబంధించిన వ్యవహారం కావడంతో విచారణను పారదర్శకంగా నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అడసర్లపాడులో తల్లిపాల వారోత్సవాలు



**సత్తుపల్లి ఆగస్టు 6 ( వుదయం ప్రతినిధి )**

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అడసర్లపాడు 2 అంగన్వాడీ కేంద్రంలో సత్తుపల్లి ప్రాజెక్టు సిడిపిఓ సత్యవతి గ్రామ సర్పంచ్ కాటే జమలా రావు ఉప సర్పంచి దొడ్డ చెన్నకేశవరెడ్డి పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించనైనది ఈ కార్యక్రమంలొ భాగంగా నలుగురు పిల్లలకు అన్నప్రాసన నిర్వహించి తల్లిపాల యొక్క ప్రాముఖ్యత, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, బిడ్డకు ముర్రు పాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు బిడ్డలకు అందించవలసిన అదనపు ఆహారం గురించి తల్లులకు వివరించనైనది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు పద్మ శాలిని విజయ కుమారి వెంకటమ్మ నిర్మల ఆయాలు లక్ష్మి సత్యవతి తల్లులు నాయనమ్మలు తాతయ్యలు తండ్రులు స్కూల్ హెచ్ఎం షకీలా స్వాతి హాజరైనారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శ్రీమంత, అన్నప్రాసన వేడుకలు.



**మధిర, ఆగస్టు 6, వుదయం ప్రతినిధి:**

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వైభవంగా ప్రత్యేక వేడుకలను నిర్వహించారు.పీడీ ఏ. ప్రమీల మరియు సీడీపీఓ జి. కృష్ణశ్రీ ఆధ్వర్యంలో ఎలాంటి హంగు ఆర్భాటాలకు పోకుండా, సంప్రదాయబద్ధంగా గర్భిణులకు శ్రీమంత వేడుకలు మరియు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మరియు కమిషనర్ సామ్యూల్ పాల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు గర్భిణులకు సంప్రదాయబద్ధంగా ఓడీ పోసి, అక్షితలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీడీపీఓ షకీరా,ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మోటివేషనల్ ప్రోగ్రాం



**సత్తుపల్లి ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి)**

సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, డిప్లొమా, బి ఫార్మసీ మొదట సంవత్సరం అన్ని బ్రాంచీల విద్యార్థినీ,విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా కె యస్ కె జయదేవ్ రావు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్, యోగ ప్రాక్టీషనర్ హైదరాబాద్ వారిచే మోటివేషన్ ప్రోగ్రాం ప్రారంభించబడింది. కె యస్ కె జయదేవ్ రావు విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితములో లక్ష్యం అనేది ఎంచుకోవాలి. లక్ష్యసాధనలో వచ్చే అడ్డంకులను ఎలా అధిగమించాలో చెప్పారు. సమయాన్ని వృధా చేసే పనులను మానుకోవాలి. విద్య యొక్క ఔన్నత్యాన్ని వివరిస్తూ విద్య యొక్క గొప్పతనం, మానవీయ విలువలు, నాయకత్వ లక్షణాలు, టీం వర్క్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, జీవితం, లక్ష్యం, మైండ్ పవర్, ఆరోగ్యం, అమ్మానాన్నల గొప్పతనం, గురువు గొప్పతనం, తదితర అంశాలపై వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇవ్వటం జరిగింది. ప్రతి విద్యార్థినీ, విద్యార్థి విజన్ కలిగి ఉండాలి. పర్సనాలిటీ డెవలప్మెంట్, నిలబడు, నిర్భరముగా ఉండు, మన అంతరాత్మను అనుసరించాలి. మన మనస్సును అదుపులో ఉంచుకోవాలి. విద్య, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, జీవితంలో ఆనందం, సంతోషం, విజయం, ఓటమి, ఒత్తిడి, నైతిక విలువలు, బంధుత్వాలు, లక్ష్యాలు, సేవాగుణం మొదలగు అనేక విషయాలపై విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణతో కూడిన అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు పైన తెలిపిన లక్ష్యాలు కలిగి ఉంటే ప్రతి విద్యార్థినీ,విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా లక్ష్యంతో ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థినీ,విద్యార్థులకు,తల్లీదండ్రులకు కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేసారు. కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారి ఆదేశానుసారం ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా కార్యక్రమం ప్రముఖ కె యస్ కె జయదేవ్ రావు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్, యోగ ప్రాక్టీషనర్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ముందుగా నూతనంగా ఇంజనీరింగ్ విద్యలో జాయిన్ అయిన విద్యార్థినీ,విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరుపున నుంచి, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల తరుపున అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి. శేషారత్నకుమారి , కళాశాల సైన్స్ & హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్.మీరాసాహెబ్ , కళాశాల సైన్స్ & హ్యూమానిటీస్ విభాగం ఫ్యాకల్టీ మెంబర్స్, అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, జాతీయ సేవా పథకం ఆఫీసర్ బలుసుపాటి. సీతారాములు అసిస్టెంట్ ప్రొఫెసర్ మొదలగువారు విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు



**మధిర,ఆగస్టు 6:**

మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తెలంగాణ ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం కాలేజీ ప్రిన్సిపల్ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పేదరికం ఏ విద్యార్థి చదువుకూ ఎప్పటికీ అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పేద,మధ్యతరగతి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ సర్కార్ పూర్తి భరోసా ఇస్తోందని,విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు దోర్నాల శిరీష, రమణ నాయక్ కాలేజీ అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఘనంగా జయశంకర్ జయంతి



**చిలుకూరు ఆగస్టు 06:( వుదయం )**

మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా, పాఠశాల ప్రిన్సిపాల్ బసిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. విద్య, సమాజ అభివృద్ధి, తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యం



**ఖమ్మం వుదయం బ్యూరో కూసుమంచి, ఆగస్టు 06:**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వర మాదారం నుండి భద్రు తండా వరకు రూ.1.76 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈశ్వరమాదారంభద్రు తండా రోడ్డు నుండి తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి లింగారం తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా అవకాశం లభించిన అనంతరం గ్రామంలో మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లింగారం తండాలో రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. లింగారం తండాలో వీధి దీపాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైనత బీటీ రోడ్లు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందించిందని, గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయ లేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం లోనూ అమలు చేయని విధంగా తెలంగాణ లో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మించాలనే ఆలోచన కూడా చేయలేదని, తమ ప్రభుత్వం తొలి విడతలోట 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ఇటీవల రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను జమ చేశామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నింటినీ రాబోయే కొద్ది నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. పాలేరుప్రాంతంలో భూ రీ సర్వే చేపట్టామని, పరిశీలించిఅర్హులైన వారికి పట్టాదారు పాస్‌బుక్ లు అందిస్తామని చెప్పారు. నకిలీ పాస్ బుక్ లను రద్దు చేసి, సర్వే ఆధారంగా ప్రతి రైతుకు న్యాయబద్ధమైన భూమికి పాస్‌బుక్ అందజేస్తామని స్పష్టం చేశారు.ఖమ్మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చే ప్రభుత్వంగా ముందుకు సాగుతామని, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. నంతరం లింగారం తండాలో రైతుతో కలిసి పొలంలోకి దిగి స్వయంగా ఎద్దుల అరకపట్టి దుక్కి దున్నారు. రైతులతో మమేకమై వ్యవసాయ పనులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, డీవైఎస్వో సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, లింగారం తండా సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఓలను పాత పద్ధతిలోనే ఇన్‌సర్వీస్ బి ఎస్ సి అగ్రికి పంపాలి



**జీవో 39 రద్దు చేయాలి - డి ఎ ఓ కు వినతిపత్రం**

**సూర్యాపేట ఆగస్టు 6; వుదయం ప్రతినిధి**

ఇన్‌సర్వీస్ బి ఎస్ సి (అగ్రికల్చర్) ప్రవేశాలలో పాత విధానాన్ని కొనసాగించాలని, 5% ఇన్‌సర్వీస్ కోటాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా ఏ ఈ ఓల సంఘం గురువారం జిల్లా వ్యవసాయ అధికారి డి ఏ ఓ కి వినతిపత్రం అందజేసింది.రాష్ట్ర సెంట్రల్ ఫోరం సూచనల మేరకు ఈ వినతిపత్రాన్నిసమర్పించినట్లుసంఘ నాయకులు తెలిపారు.సీనియారిటీ ప్రాతిపదికన ఎంపిక చేయాలిఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్. 250, తేదీ 06.10.2009 స్ఫూర్తికి అనుగుణంగా డిప్లొమా అర్హత కలిగిన ఏ ఈ ఓలకు ఇన్‌సర్వీస్ బిఎస్సి అగ్రిలో అవకాశాలు కల్పించాలని కోరారు.ప్రస్తుతం అమలవుతున్న విధానం వల్ల సీనియర్ ఏఈఓలు అవకాశాలు కోల్పోతున్నారని, దీనివల్ల జీవో 250 ఉద్దేశ్యం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. "గత విద్యా సంవత్సరంలో 31 మంది ఏఈఓ లకు అవకాశం ఇచ్చారు. కానీ ఈ ఏడాది కేవలం 19 సీట్లు మాత్రమే కేటాయించారు. దీనివల్ల అర్హులైన చాలా మంది నష్టపోతున్నారు" అని తెలిపారు. కాబట్టి పాత విధానాన్ని కొనసాగించి సీనియారిటీ ప్రాతిపదికన ఎంపిక చేసి, 5% ఇన్‌సర్వీస్ కోటాను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా ఏ ఈ ఓల సేవా ప్రయోజనాలు, విద్యా మరియు ఉద్యోగోన్నతి అవకాశాలకు ప్రతికూలంగా ఉన్న జీవో ఎమ్ ఎస్ నెంబర్. 39 ను రద్దు చేయాలని కూడా వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో టీఎన్జీవో అనుబంధ సంఘం టి ఏ ఈ ఓ ఏ జిల్లా అధ్యక్షులు పెద్దపంగ ప్రణయ్, జిల్లా కార్యదర్శి డి. మనోజ్ కుమార్, జిల్లా ట్రెజరర్ షేక్ ముస్తఫా, రాష్ట్ర సెంట్రల్ ఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడి మురళి, ఏ ఈ ఓలు శ్రీను, శైలజ, వెంకటేష్, శ్యామ్ పాల్గొన్నారు.

# ఆర్డీవోకు కాంగెస్ నేతల వినతి



**సూర్యాపేట ఆగస్టు 6; వుదయం ప్రతినిధి**

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కమిటీ పదవీకాలం ముగిసినందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని పబ్లిక్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ డా. వూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ "పబ్లిక్ క్లబ్ కమిటీ రెండు సంవత్సరాల పదవీకాలం ముగిసింది. కాబట్టి వెంటనే క్లబ్ ను స్వాధీనం చేసుకుని ఎన్నికలు నిర్వహించాలి" అని అన్నారు.ఇప్పటివరకు వచ్చిన 2 కోట్ల రూపాయల ఆదాయాన్ని కూడా స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పబ్లిక్ క్లబ్ కమిటీ నడవాలని, ఎన్నికలకు అధికారులు సహకరించాలని కోరారు.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, అబ్దుల్ రహీం, ముదిరెడ్డి రమణారెడ్డి, పోలగాని బాలు గౌడ్, ఫరూక్, ఎడ్ల వీరమల్లు, రావుల రాంబాబు, సాయి నేత, కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు తో పాటు క్లబ్ సభ్యులు పెద్దిరెడ్డి గణేష్, తప్పి గాంధి, పోతుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఆర్డీవో వినతిపత్రం స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్

**ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి: సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు**

**మునగాల, ఆగస్టు 06 ( వుదయం):-**

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం నారాయణగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం జయశంకర్ సార్ జీవితాంతం అంకితభావంతో పనిచేశారని సర్పంచ్ కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం ప్రజల్లో చైతన్యం నింపి, ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో బాధితులకు కాంగ్రెస్ అండ

**అనంతగిరి ఆగస్టు 6 వుదయం**

ఇటీవల మృతి చెందిన పెరుమాళ్ల వెంకన్న కుటుంబానికి చనుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తామని అన్నారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# 3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయి దహనం



**32 కేసుల్లో పట్టుబడిన గంజాయిని అధికారుల ఆదేశాలతో ధ్వంసం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయిని గురువారం అధికారులు దహనం చేశారు. ఖమ్మం డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఈ గంజాయిని ప్రభుత్వ అనుమతితో తల్లాడ మండలంలోని గొపాల్‌పేట వద్ద ఉన్న గంజాయి దహనం పరిశ్రమలో నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు.కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 316.07 కిలోలు, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 329.51 కిలోలు, పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 43.62 కిలోలు, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 6.90 కిలోల గంజాయిని అధికారులు దహనం చేశారు.నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన 32 కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని ధ్వంసం చేయాలని ఖమ్మం డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఐలు, ఇతర సిబ్బంది గంజాయిని తరలించి నిబంధనల ప్రకారం దహనం చేశారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# ప్రతి నవజాత శిశువుకు కంటి పరీక్షలు తప్పనిసరి

**ప్రారంభ దశలోనే కంటి లోపాలను గుర్తించి చికిత్స అందించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి)**



నవజాత శిశువుల్లో పుట్టుకతో వచ్చే కంటి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం ద్వారా భవిష్యత్తులో అంధత్వాన్ని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలో జన్మించే ప్రతి నవజాత శిశువుకు జననం అనంతరం కంటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎన్‌బ్లెస్ కింద నిర్వహించిన యూనివర్సల్ న్యూబోర్న్ బేబీస్ ఐ స్క్రీనింగ్ - ఆర్క్ లైట్ ఎగ్జామినేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశువుల్లో కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించడం ద్వారా వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆరోగ్యసిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రతి శిశువుకు నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరు చేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకు ఆర్క్ లైట్ పరికరం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షల్లో కంటి లోపాలు ఉన్నట్లు అనుమానం వచ్చిన శిశువులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించాలని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్‌హెచ్‌పీలు), ఏఎన్‌ఎంలకు సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఆరోగ్య సిబ్బంది నైపుణ్యాలు మరింత మెరుగుపడి చిన్నారులకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో ఆర్క్ లైట్ పరికరం వినియోగం, రెడ్ రిఫ్లెక్స్ పరీక్ష, పుట్టుకతో వచ్చే కంటి లోపాల గుర్తింపు, అనుమానిత కేసులను ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించే విధానం తదితర అంశాలపై ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు ఆరోగ్య సిబ్బందికి సవివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాందాస్, డాక్టర్ దినేష్, కార్యక్రమ అధికారులు, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, జిల్లాలోని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఏఎన్‌ఎంలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థలం: కాకునాడ బస్తీ ప్రాథమిక పాఠశాల

**యాదాద్రి భువనగిరి.**



సమయం: ఉదయం 9.00 గంటలకుప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కాకునాడ బస్తీప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. నినాదం:"తల్లిపాలు - బిడ్డకు తొలి హక్కు, ఉత్తమ పోషకాహారం."పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వడం మరియు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశువుకు సంపూర్ణ పోషకాహారం, రోగనిరోధక శక్తి లభిస్తుందని వివరించారు.

తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యుత్తమ ఆహారమని, తల్లి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయని తెలియజేశారు. తల్లిపాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఇన్నర్ వీల్ క్లబ్ కార్యకలాపాలు:మహిళా సాధికారత, తల్లి-శిశు సంక్షేమం, ఆరోగ్య అవగాహన మరియు సామాజిక సేవా కార్యక్రమాలను క్లబ్ నిరంతరం నిర్వహిస్తోందని వివరించారు. అవసరమైన కుటుంబాలకు సేవలు అందించడం, ఆరోగ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం మరియు సమాజాభివృద్ధికి కృషి చేయడం తమ లక్ష్యమని తెలిపారు.DDAC కార్యకలాపాలు:మద్యం, పొగాకు మరియు ఇతర మత్తు పదార్థాల దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మత్తు రహిత సమాజ నిర్మాణానికి DDAC కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ICDS ప్రాజెక్ట్ CDPO శ్రీమతి శైలజ గారు, అంగన్‌వాడీ సూపర్వైజర్ పద్మ గారు, అంగన్‌వాడీ టీచర్లు, భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి స్వాతి గారు, కార్యదర్శి శ్రీమతి ఉమ గారు, కోశాధికారి శ్రీమతి సుభాషిణి గారు, అలాగే జిల్లా మత్తు విముక్తి కేంద్రం (DDAC) నుండి కోఆర్డినేటర్ శ్రీమతి హేమా రెడ్డి గారు మరియు శ్రీమతి భాగ్యలక్ష్మి గారు పాల్గొన్నారు.

# వర్షా కాల వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు..



**ఇంటింటి ఫీవర్ సర్వేలు**

**చర్ల, ఆగస్టు 6:**
**(వుదయం ప్రతినిధి)**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్‌సెంటర్ గ్రామాల్లో విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి , ఇంటింటి ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక తెలిపారు.ఆమె ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జ్వరాల సర్వే చేపడుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నారు. అలాగే గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు, అవసరమైన మందులు అందజేస్తున్నారు. పాఠశాలల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామాల్లో ఏవైనా వ్యాధుల తీవ్రత కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు డాక్టర్ హారిక ఆదేశించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధుల నివారణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

# *యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు*

**యాదాద్రి భువనగిరి.**



*భువనగిరి:*యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ గారు జయశంకర్ సర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ గారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, భావజాల వ్యాప్తికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి యువత, విద్యార్థులు జయశంకర్ సర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

# ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**చర్ల, ఆగస్టు 6:**
**(వుదయం ప్రతినిధి)**



ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా చర్ల బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ, 1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లాలో జన్మించిన ఆచార్య జయశంకర్ 2011లో కన్నుమూశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రసాధన కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిగా, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అని తెలిపారు . తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశవ్యాప్తంగా వినిపిస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యక్షంగా చూడాలన్న ఆయన కోరిక నెరవేరకముందే కన్నుమూయడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలంగాణవాసి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, తోటపల్లి మాధవరావు, పంజా రాజు, కాకి అనిల్, గోరింట్ల వెంకటేశ్వరరావు, నేర్రబోయిన చంద్రశేఖర్, గాదంశెట్టి కిషోర్, కట్టం కన్నారావు, పాసిగంటి సంతోష్, సృజన్, చెన్నూమల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# దోమలతోనే చంపుతుండ్రు

**మున్సిపాలిటీలో దోమల బెడద**

**కల్లూరు**
**ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి )**



కల్లూరు మునిసిపాలిటీ పరిధిలో దోమల బెడద తీవ్రతరమైంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలిచిపోయి, దోమల ఉత్పత్తికి కేంద్రంగా మారుతోంది. మున్సిపల్ కార్మికులు క్రమ పద్ధతిలో డ్రైనేజీలను శుభ్రం చేయడం లేదు. దీనివల్ల దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతున్నాయి. దోమల కాటుతో స్థానికులు పలు వ్యాధుల బారిన పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ఏం చేస్తున్నారో తెలియజేయడం కోసం, మున్సిపల్ అధికారులతో పలు మురికివాడల్లో డ్రైవ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి దోమ కాటుకు గురికాకుండా పలు సూచనలు సలహాలు ఇస్తే బాగుంటుందని దోమ కాటుకు గురైన రోగులు కోరుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

**దమ్మపేట**
**అగస్ట్ 6 (వుదయం ప్రతినిధి ):**



హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణంలో ఎదురవుతున్న వివిధ రకాల సాంకేతిక, పరిపాలనాపరమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు,ముఖ్యంగా లిస్ట్ 2, లిస్ట్ 3 పరిధిలో పెండింగ్లో ఉన్న అంశాలను వివరంగా చర్చించి, అర్హులైన పేదలకు త్వరితగతిన న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని కోరారు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, నిర్మాణాలు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్**

**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 6**

నల్గొండ కేంద్రంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ నల్గొండలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ దోపిడీకి గురైందని చెప్పారు. ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా తెలంగాణకు జరిగిన అన్యాయం పై మొదటి నుంచి ప్రశ్నించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా మేధావులను ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మేధావి ఆయన అని చెప్పారు. తెలంగాణకు జరిగిని అన్యాయంను లెక్కలతో సహా చెప్పి మేధావులను ప్రజలను నెలకొల్పిన వ్యక్తి అని కొనియాడారు. భవ వ్యాప్తి, ఆందోళనలు, రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అని నమ్మి ఆదిశగా చైతన్యం చేసిన వ్యక్తి అని తెలిపారు ఆయన పెళ్లి చేసుకోకుండా తెలంగాణ రాష్ట్రం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి యాదగిరి, మేకల శివ, బోనగిరి సందీప్, గుంటూరు అశోక్, పాలడుగు శ్రీకాంత్ మరియు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# సర్ కార్యక్రమంపై అఖిలపక్ష సమావేశం



**- తహసిల్దార్ ధ్రువ కుమార్ .**

**చిలుకూరు ఆగస్టు 06: (వుదయం)**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం(సర్ )కార్యక్రమానికి 100% పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని తాసిల్దార్ ధ్రువకుమార్ కోరారు, గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి ఎల్ ఓ లు ఫారం అందజేయని ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు, మండలంలో ఇప్పటికే 95 శాతానికి పైగా ప్రక్రియ పూర్తయిందని మిగిలిన ఓటర్ల వివరాలు నమోదు కూడా పూర్తయ్యేల సహకరించాలని కోరారు, (సర్) కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. కార్యక్రమం సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులుకు తహసిల్దార్ ధ్రువ కుమార్ సూచించారు,ఈ సమావేశంలో, ఆర్ ఐ లు శ్వేత, సీతయ్య, అధికారులు,బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు అక్కినేపల్లి జానకి రామాచారి, నాగరాజు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం

**ఆగస్టు 10లోపు ఓటు వివరాల నమోదు చేసుకునే అవకాశం: తహసీల్దార్ సరిత**
**మునగాల, ఆగస్టు 5 (వుదయం):**



సమగ్ర ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై చర్చించేందుకు మునగాల మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరిత అధ్యక్షతన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సరిత మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేను 100 శాతం పూర్తిచేసి, పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ఆగస్టు 3 నాటికి పూర్తి చేసినట్లు తెలిపారు. సర్వే సమయంలో తమ వివరాలు నమోదు కాకపోయినా, సాంకేతిక కారణాలతో వివరాలు సమర్పించలేకపోయినా ఓటు హక్కు పొందేందుకు ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 10లోపు స్థానిక బీఎల్‌ఓల ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.అలాగే మండలంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉండటం, మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు ఓటు హక్కు మార్చుకున్న వారి వివరాలను గుర్తించి ప్రక్షాళన చేసినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలకు తహసీల్దార్ సరిత కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సీపీఐ నాయకులు సీహెచ్ సీతారామ్, బీజేపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, అఖిలపక్ష నాయకులు ఓరుగంటి రవి, సత్యనారాయణరెడ్డి, దొంగరి శ్రీను, స్వరాజ్యం, కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి, ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం: సర్పంచ్ అప్పారావు గౌడ్

**కోదాడ ఆగస్టు 06(వుదయం)**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కాపుగల్లు గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల సంపూర్ణ పోషకాహారం లభించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలని, శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే ఉత్తమమైన ఆహారమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి అవగాహన కల్పించారు.

# మంద కృష్ణ మాదిగ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం



ఎం ఇ ఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు చింత ఎల్లయ్య

**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 6**

నల్గొండ జిల్లా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఈరోజు ఏబిసిడి వర్గీకరణ సాధించిన ఘనత మరో లెజెండ్ మన మందకృష్ణ మాదిగ ఇది సాధ్యమైనది కాబట్టి నాతోటి వివిధ శాఖలో పనిచేస్తున్న ఎం.ఎఫ్ బృందం టీ మొత్తానికి ప్రత్యేక ధన్యవాదములు ఏ పిలుపునిచ్చిన మన అందరం ఐక్యతంగా పోరాడాలని కోరుకుంటున్నాను అన్నగారు పిలుపుమేరకు.ఆగస్టు 9న జరిగే హలో మాదిగ చలో ఒంగోలు ప్రోగ్రాం కు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న నా తోటి గత 20 సంవత్సరాల నుండి ఎంతో కష్టపడి విద్యుత్ సంస్థను నమ్ముకొని. ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ నుండి ఆర్టిజన్ గా విలీనైన మైనంక కూడా గవర్నమెంట్ పోస్టుల్లో జాబు పనిచేస్తున్నగవర్నమెంట్ ఉద్యోగుగా పొందుతూ రాబోయే రోజుల్లో ప్రమోషన్లలో ఎన్నో విజయాలు సాధించాలనిమాడుగుల దేవయ్యతో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగినది ఎం.ఎఫ్ మాదిగ ఉద్యోగ సోదరులారా ఈ ఒంగోలులో జరిగే ఐదవ మహాసభని నాతోటి ఉద్యోగులందరూ భారీగా కదలి రాగలరని మనవి చేశారు

# సత్తుపల్లి సింగరేణి జిఎం కార్యాలయంలో ఘనంగా జయశంకర్ 92వ జయంతి వేడుకలు



**సత్తుపల్లి**
**ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి )**

సత్తుపల్లి ఏరియా జిఎం కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీఆర్ ప్రహ్లాద్ మరియు అధికారులు యూనియన్ ప్రతినిధులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో వారి యొక్క కృషి కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్ కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ ఏరియా ఇంజనీర్ కే సోమశేఖర రావు, జే వి ఆర్ ఓ సి ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు, కిష్టారం ఓసీ ప్రాజెక్టు ఇంజనీర్, జివి రావు జేవియర్ డిస్పెన్సరీ, డిప్యూటీ సీఎంవో శ్రీ బి నరసింహారావు , జే వి ఆర్ ఓసి ఎస్ఓఎమ్ బి రాజేశ్వరరావు కిష్టారం ఓసి బి రామకృష్ణ ఎస్ఈ( సివిల్) ఎ రవి కుమార్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్, వి అభిలాష్ , ఏరియా పర్చేస్ ఆఫీసర్ శ్రీ ముక్కు మోహన్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ టి సత్యనారాయణ ట్రెజరర్ , సీఎంఓ ఏఐ ఎ. ప్రదీప్ కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాస్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరరావు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయాల్లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయం

**మునగాల,**
**ఆగస్టు 6 (వుదయం):**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి, ఆయన ఆలోచనా విధానం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం సాగించిన ఉద్యమం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యలను, వెనుకబాటుతనాన్ని సమాజానికి వివరించి, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి, త్యాగం, పట్టుదల నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్‌తో పాటు రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శ :



* బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్
* మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు

**పర్వతగిరి ,**
**ఆగస్టు 6 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన నీరటి కొమురమ్మ & చిదురు ఏకాంతం ఇద్దరు అనారోగ్యం తో మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పర్వతగిరి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ , మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు ,వార్డు సభ్యులు తుంగ రాజు, ఇస్లావత్ హరీష్, కొప్పు రాజు, బొట్ల వెంకన్న బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్ నాయకులు చింతపట్ల సునీల్ రావు, అంబటి కుమార్, బందారపు రంజిత్, ఎం డి శంశోద్దీన్, గోనె వెంకన్న, నీరటి సంపత్, లు పరామర్శించారు. పార్థివదేహాలకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఓపాస్ నాయకులు

**వరంగల్ టౌన్,**
**ఆగస్టు 05 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 89వ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అభ్యుదయ సంఘం (ఓపాస్), ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అ్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపాస్ ప్రతినిధులు జయశంకర్ సార్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సిద్ధాంతకర్తగా, కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపిగా, అధ్యాపకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా జయశంకర్ సార్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రాథమిక సూత్రాలతో తెలంగాణ ఉద్యమానికి ఆకాంక్షను నెరవేర్చడంలో ఆయన పాత్ర కీలకమని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ అమాయక ప్రజలకు చైతన్యం రగిలించి, సాధించుకున్న తెలంగాణను 'బంగారు తెలంగాణ'గా మార్చుకోవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'ఓపాస్' ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇఆర్. సిద్దోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తొగిటి గురుబ్రహ్మం, సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి , నివాళులు



- మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి

**పర్వతగిరి ,**
**ఆగస్టు 6 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన నీరటి కొమురమ్మ , చిదురు ఏకాంబ్రం లు అనారోగ్యం తో మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి ,పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్ , కాంగ్రెస్ నాయకులతో పరామర్శించి, పార్థివదేహాలకుసభ్యులుపూలమాల వెసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధేర్యం కల్పించి అర్థిక సహాయం అందించినారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కుసం రామ్‌చందర్,ఉప అధ్యక్షులు చెనమాల సర్వయ్య, ఉప సర్పంచ్ అనిత రమేష్, జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి బొట్ల మహేంద్ర, మైనారిటి నాయకురాలు సుల్తానా, చిదురు తిరుపతి, మాజీ వార్డ్ సభ్యులు నాగుల బాబు, నిరటి వెంకన్న,చిదురు మల్లేష్,నాగుల రాజు, బొట్ల కనుకరాజు,బొట్ల వెంకన్న, గొల్లా వీరస్వామి, గొల్లా మోహన్,నిరటి సంపత్, గోనే వెంకన్న, చిదురు సమ్మయ్య, చిదురు రామదాసు, చిదురు రాజు, నాగుల వీరస్వామి,తుంగ సాయిలు, స్వామి,, మరియు తధితరులు వున్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**మహదేవపూర్**
**ఆగస్టు 06(వుదయం ప్రతినిధి):**



మహదేవపూర్ మండలంలో జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు మహదేవపూర్ మండలకేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మండలంలోని ఉద్యమకారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం అమరవీరుల స్థూపానికి పూలను సమర్పించి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ కోసం పరిశ్రమించిన జయశంకర్ సార్ ను తెలంగాణ ప్రజలు ఎన్నడు మరిచిపోరని ఆయన త్యాగం కలకాలం ఉండిపోతుందని ఉద్యకారుల నాయకులు అన్నారు. మలిదశ ఉద్యమకారుడు ఎండి జమీలుద్దీన్ ఇటీవల మరణించినందున రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షుడు ఎండి అక్రముద్దీన్, ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి ఆన్నారి ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి అయ్యోబోద్దీన్, కేదారి ప్రవీణ్ కుమార్, పోత రమేష్, కోలా అశోక్ కుమార్, కారంగుల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పర్వతగిరి,**
**ఆగష్టు 06 (వుదయం ప్రతినిధి):**

పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామంలో ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ప్రజ్వల్ సంస్థ) ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ యాజమాన్యం వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ మూడు జంప నాయక్ మాట్లాడుతూ.. గ్రామంలో బిసిఐ కాటన్ ప్రాజెక్టులో భాగంగా రైతులు, మహిళలు, యువకుల ఆరోగ్య పరిరక్షణకై శరత్ హాస్పిటల్ వారు ఈ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో సుమారు 92 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వైద్య సలహాలు అందించిన ప్రజ్వల్ సంస్థ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందికట్ల ఉమాస్కైలాబ్, ప్రజ్వల్ సంస్థ క్లస్టర్ మేనేజర్ గటిక మృదుల, పంచాయతీ కార్యదర్శి సుమలత, సీనియర్ సామాజిక కార్యకర్త గడ్డం యాకయ్య, ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, మంగ్యా నాయక్, వెంకన్న, స్కైలాబ్ బాబు, కోమల, మౌనిక, సతీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా

**ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పిలుపు. ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించాలి – మిల్క్ బ్యాంక్‌కు పాలు దానం చేయాలని సూచన.**

**వరంగల్**
**వుదయం ప్రతినిధి ఆగస్టు 6.**



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం వరంగల్ సి.కె.ఎం. ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శిశువు జన్మించిన తొలి గంటలోపే వచ్చే ముర్రుపాలను (కొలస్ట్రం) తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు తొలి టీకా వంటివని, అవి సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందిస్తాయని తెలిపారు. తల్లి పాలు తాగిన పిల్లల్లో డయేరియా, న్యుమోనియా, కామెర్లు (జాండిస్) వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని, మెదడు ఎదుగుదల మెరుగుపడడంతో పాటు తల్లి-బిడ్డల మధ్య భావోద్వేగ అనుబంధం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడం, స్థూలకాయం తగ్గడం, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, టైప్-2 మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. శిశువుకు తొలి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పరిపూరక ఆహారం అందించాలని సూచించారు. బాలింతలు సమతుల్య పోషకాహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం ద్వారా తల్లిపాల ఉత్పత్తి మెరుగుపడుతుందని తెలిపారు. అవసరానికి మించి తల్లిపాలు ఉత్పత్తి అయ్యే తల్లులు మిల్క్ బ్యాంక్‌కు పాలను దానం చేయాలని, ఆ పాలను అవసరమైన శిశువులకు అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. అలాగే తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు కంగారూ మదర్ కేర్ విధానాన్ని పాటించడం ద్వారా వెచ్చదనం, రక్షణ, మెరుగైన ఎదుగుదల లభిస్తుందని వివరించారు. గర్భధారణ సమయంలోనే సాధారణ ప్రసవానికి మానసికంగా, శారీరకంగా సిద్ధం కావాలని, వైద్యపరమైన అవసరం లేనప్పుడు శస్త్రచికిత్స ప్రసవాలను ప్రోత్సహించకూడదని సూచించారు. సాధారణ ప్రసవం ప్రతి తల్లికి జీవితంలో ఒక అద్భుతమైన అనుభూతి అని అన్నారు. ఈ సందర్భంగాప్రభుత్వనర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లిపాల ప్రాముఖ్యత, కంగారూ మదర్ కేర్ విధానంపై రోల్ ప్లే ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, సి.కె.ఎం. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లక్ష్మీదేవి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి రాజమణి, ప్రోగ్రామ్ అధికారులు డా. ఐ. ప్రకాష్, డా. రాజమౌళి, డా. సజిదా, డా. ఇక్తాదార్ అహమ్మద్, డా. అరుణ్ జోషి, ఆర్ఎంఓ డా. సృజన్ బాబు, యు.ఎఫ్. డబ్ల్యూ.సి. వైద్య అధికారి డా. దిలీప్ కుమార్, లెక్చరర్ ఇన్ కమ్యూనికేషన్ (డెమో) అబ్దుల్లా బాబా, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, నర్సింగ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ చొరవతో శాశ్వత జెండా గద్దె ఏర్పాటు



**మహదేవపూర్**
**ఆగస్టు 06(వుదయం ప్రతినిధి)**

గత కొన్ని సంవత్సరాలుగా జెండా గద్దె లేకపోవడంతో పెద్దంపేట గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో తాత్కాలికంగా జెండా ఎగరవేస్తున్నారు గ్రామ సర్పంచ్ బీసుల లావణ్యరాజేష్ చొరవతో గురువారం జెండా గద్దె నిర్మాణం చేపట్టడం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా జెండా ఎగరవేసేందుకు తాత్కాలిక ఏర్పాట్లతో ఇబ్బందులు ఉండేవని, ఇకపై శాశ్వత జెండా గద్దె ఉండటంతో అధికారికంగా గౌరవంగా జెండా ఎగరవేయడానికి వీలు కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఏ. సమ్మయ్య ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్,వార్డ్ మెంబర్ చిదం సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ జయంతి: కలెక్టర్ నివాళి



**వరంగల్ జిల్లా**
**వుదయం ప్రతినిధి ఆగస్టు 6.**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 28 కిలోల గంజాయి స్వాధీనం. ఇద్దరు అరెస్ట్.

**రూ.14 లక్షల విలువైన గంజాయి, బొలెరో వాహనం, సెల్‌ఫోన్లు స్వాధీనం.**

**వరంగల్ జిల్లా నర్సంపేట**
**వుదయం ప్రతినిధి ఆగస్టు 6.**



నర్సంపేట పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, ఒడిశా రాష్ట్రం నుంచి భద్రాచలం-మహబూబాబాద్-నర్సంపేట మీదుగా హైదరాబాద్‌కు బొలెరో వాహనంలో గంజాయిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో పోలీసులు మహబూబాబాద్ బైపాస్ రోడ్డుపై మాటువేసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన బొలెరో వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. వాహనంలో ఉన్న ముగ్గురిలో ఒకరు అక్కడి నుంచి పరారవగా, మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో బొలెరో వాహనం కింది భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య బాక్సుల్లో గంజాయిని దాచిపెట్టి తరలిస్తున్నట్లు వారు వెల్లడించారు. తహసీల్దార్ సమక్షంలో వాహనంలోని రహస్య బాక్సులను తెరిచి పరిశీలించగా, మొత్తం 28 కిలోల ఎండు గంజాయి లభించింది. దీని విలువ సుమారు రూ.14 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అలాగే రెండు సెల్‌ఫోన్లు, బొలెరో వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన నిందితులను అమృత బైద్యాయ్, పుజూర్ రాయ్, ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా వాసులుగా పోలీసులు గుర్తించారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుని భారీ పట్టివేత చేసిన నర్సంపేట పోలీసు బృందాన్ని నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అభినందించారు. అరెస్టు చేసిన నిందితులను గురువారం కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# గద్దర్ ఆశయాలను కొనసాగించాలి!

**– రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య**

**హనుమకొండ,**
**ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి) :**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. గురువారం వారి మూడవ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు వారు చేసిన సేవలు మరువ లేనివని గుర్తు చేశారు.వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.నేటి రోజుల్లో ప్రజల్లో వారి ని నాదాన్ని అన్ని ప్రజా సంఘాలు అభ్యుదయ వాదులు , స్వచ్ఛంద సంస్థల అధినేతలు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెల్మకంటి దయాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యశ్వంత్ కుటుంబానికి యశస్విని పరామర్శ



**తొర్రూరు, ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి):**

తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రం బీరప్పనగర్ కు చెందిన పరాంకుశం యశ్వంత్ ఇటీవల మరణించగా ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గత దశాబ్దకాలంగా రోగుల సేవలో తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సేవాతత్పరుడు,అతి స్వల్ప కాలంలోనే కీర్తి ప్రఖ్యాతులు పొంది,దుర్మార్గుల దుశ్చర్యలకు బలైపోయిన పరాంకుశం యశ్వంత్ కు ఆత్మ శాంతి మరియు స్వర్గలోక ప్రాప్తి కలగాలని ఆకాంక్షిస్తూ.. యశ్వంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్,వైస్ చైర్మన్ సోమ రజనీ రాజశేఖర్,వార్డు కౌన్సిలర్ సురేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు హమ్యా నాయక్,మోత్కూర్ రవీంద్రా చారి,మేకల కుమార్,గంజి విజయ్ పాల్ రెడ్డి,వీరారెడ్డి,వెంకటాపురం మాజీ సర్పంచ్ చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు విక్రమ్ రెడ్డి,మహబూబ్ రెడ్డి,చిదురాల రవి,ఇట్టే శ్యాంసుందర్,తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు,శ్రీశ్రీ కళా వేదిక జిల్లా సహాయ కార్యదర్శి నాళం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్సుడు టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ )ను సందర్శించిన జిల్లా ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 06(వుదయం జిల్లా ప్రతినిధి)**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అడ్వాన్సుడు టెక్నాలజీ సెంటర్‌లోని అత్యాధునిక సాంకేతిక వసతులు, శిక్షణా ప్రయోగశాలలు, విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. అనంతరం అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో విద్యార్థులతో మాట్లాడి వారి విద్య, శిక్షణ, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రతి యువకుడి విజయానికి కీలకమని అన్నారు. ఆధునిక టెక్నాలజీపై పట్టు సాధించి, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలను పొందవచ్చని తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం నేర్చుకోవడం, క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయడం ద్వారా ప్రతి యువకుడు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. అదేవిధంగా, యువత చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సిగరెట్, గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర వ్యసనాలకు అలవాటు పడకుండా, విద్య, నైపుణ్యాభివృద్ధిపైనే దృష్టి సారించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సత్సంగతులు, క్రమశిక్షణ, కృషి మరియు మంచి లక్ష్యాలతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించగలడని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వాన్సుడు టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ జుమ్లానాయక్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్,అడ్వాన్స్ డు టెక్నాలజీ సెంటర్ సిబ్బంది, విద్యార్థులు మరియు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# దుబ్బపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి ఆగస్టు 06(వుదయం విలేకరి)**

దుబ్బపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు,జెన్కో ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, విద్యుత్ పనులు, కన్వేయర్ బెల్ట్ నిర్మాణం తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. విద్యుత్ పనుల అంచనాలకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు జెన్కో కు పంపించి సవరించిన అంచనాలను పొందాలని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ పరిహారం పంపిణీపై సమీక్షిస్తూ అర్హులైన నిర్వాసితులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే పరిహారం మంజూరై మరణించిన లబ్ధిదారుల విషయంలో చట్టబద్ధ వారసుల ధ్రువపత్రాల ఆధారంగా చెల్లింపులు చేయాలని సూచించారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన పెండింగ్ వినతులను త్వరితగతిన పరిష్కరించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి మిగిలిన భూముల సమస్యలు కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.భూసేకరణ కేసుల్లో సాదాబైనామా అంశాలపై చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, అర్హత నిర్ధారణలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కన్వేయర్ బెల్ట్, జెన్కోకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరగా పూర్తి చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో ఎటువంటి జాప్యం లేకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్. కుమార్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి, గన్ పూర్ మండలాల తహసీల్దార్లు లక్ష్మి రాజయ్య, రాజేశ్వర రావు, ఏఓ శ్రీని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో వైభవంగా తీజ్ ఉత్సవాలు



**ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ భూక్య భాస్కర్ నాయక్**

**నల్లబెల్లి, ఆగస్టు 6 (వుదయం):**

లంబాడీల ఆరాధ్య దైవమైన తీజ్ పండుగ వేడుకలు నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామంలో గురువారం కన్నులపండువగా సాగాయి. ఈ ఉత్సవాల్లో గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు 'తీజ్' పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పంటలు బాగా పండాలని, గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గిరిజన యువతులు, మహిళలు ఈ పండుగను ఎంతో నిష్ఠతో జరుపుకుంటారని ఆయన తెలిపారు. సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి గుగులోతు బిక్షపతి . పూజారి భూక్యరాజు . కార్యదర్శి ఇస్లావత్ శంకర్. ముఖ్య అతిథులు భూక్య చెవుల నాయక్ .తేజావత్ సమ్మయ్య నాయక్. పోరిక హనుము. గుగులోతు బాలరాజు. భూక్య తేలు నాయక్ .భూక్య సీతారాం. గుగులోతు రఫీదు నాయక్. పోరిక సమ్మయ్య. ఇస్లావత్ రమేష్. భూక్య మధుకర్. గుగులోతు విజేందర్. ఇస్లావత్ రాజకుమార్. అంగోతు రాజు. మాజీ ఎంపిటిసి గుగులోతు సారయ్య. గుగులోతు రఘు. స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన పెద్దలు, యువతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో రహదారి భద్రత పై అవగాహన



**వాహనాల తనిఖీలలో 9 ద్విచక్ర వాహనాలు సీజ్**

**మహాదేవపూర్, ఆగస్టు 06:(వుదయం ప్రతినిధి)**

అరైవ్ అలైవ్ రాహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా గురువారం మహదేవ్‌పూర్ మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ పర్యవేక్షణలో, మహదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు సాంబమూర్తి, రమేష్, ఏ ఎం వి ఐ, సుందర్ లాల్ తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా వాహనదారులు మరియు ప్రయాణికులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని వివరించారు.తనిఖీలలో వాహన పత్రాలు సక్రమంగా లేని 9 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు చెల్లుబాటులో ఉంచుకోవాలని , ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని రోడ్డు భద్రతను ఆచరిస్తూ, మీ కుటుంబ సభ్యుల కోసం సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# తల్లిపాల వారోత్సవాల్లో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం



**తల్లిపాలపై అపోహలు వీడి శిశువులకు తల్లిపాలే అందించాలి. మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్షి రామానంద్, అంగన్వాడీ టీచర్ నల్లభారతి.**

**వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 6.**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని ఐకేపీ మెప్మా కార్యాలయంలో గురువారం అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ప్రాజెక్టు సీడీపీఓ మధురిమ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పాల్గొన్న తల్లులందరికీ అభినందనలు తెలిపారు. ప్రతి గర్భిణీ ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వడంతో పాటు బిడ్డకు అవసరమైన తల్లిపాలను సమృద్ధిగా అందించవచ్చని పేర్కొన్నారు. శిశువు జన్మించిన వెంటనే వచ్చే ముర్రుపాలను తప్పనిసరిగా తాగించాలని, పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వయస్సు పూర్తయ్యే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఎలాంటి ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. సీడీపీఓ మధురిమ మాట్లాడుతూ, ముర్రుపాలపై ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ప్రతి తల్లి శిశువుకు కల్తీలేని స్వచ్ఛమైన తల్లిపాలను క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. డబ్బా పాలకు బదులుగా తల్లిపాలే శిశువు ఎదుగుదలకు ఉత్తమమైనవని తెలిపారు. పని ఒత్తిళ్ల కారణంగా తల్లులు తమ చిన్నారుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వారి ఎదుగుదలలో తల్లి పాత్ర ఎంతో కీలకమని వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, సీడీపీఓ మధురిమ, కౌన్సిలర్లు కలిసి చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామోజు రోజారాణి, బాణాల ప్రసన్న, పొన్నాల మనీషా, వీణ, దొంగల రజిత, సూపర్వైజర్లు అరుణ, వాసంతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**భూపాలపల్లి ఆగస్టు 06(వుదయం విలేకరి)**

తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు . ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, కృషి చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంత బలం, దూరదృష్టి, ప్రజల్లో నింపిన చైతన్యం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయడమే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి తెలంగాణ సమగ్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్ర సాధనలో జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని తెలిపారు. జయశంకర్ త్యాగనిరతిని స్మరించుకుంటూ, ఆ మహనీయుని ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**మహాదేవపూర్ ఆగస్టు 06(వుదయం ప్రతినిధి)**

మహాదేవపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని మద్దులపల్లి, మెట్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ రాధిక రెడ్డీ ఆదేశాల మేరకు గురువారం అంగన్వాడీ సిబ్బంది తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ సరిత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే మురుపాలు పట్టించాలని, ఇవి బిడ్డకు తల్లి అందించే మొదటి గొప్ప కానుకగా అభివర్ణించారు. బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వయసు వచ్చేవరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని అన్నారు ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని, తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధించబడుతుందని, బరువు పెరగకుండా ఉంటుందని చెప్పడం జరిగిందని తెలిపారు. గర్భవతులు బాలింతలు పాటించాల్సిన పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి, అంగన్వాడి సర్వీసెస్ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు స్వాతి, మంజూరు, ఏఎన్ఎం నాగమణి, అంగన్వడి టీచర్లు సుచరిత, శ్రీకళ, దీపిక, రజిత, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూమి పరీక్ష పై విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు



**భూపాలపల్లి ఆగస్టు 06(వుదయం విలేకరి)**

భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి పి, ఎం, ఎస్, ఆర్, ఐ,పాఠశాలలు అయిన మోడల్ స్కూల్ మల్హర్ రావు,మోడల్ స్కూల్ ఘన్పూర్ ములుగు, సోషల్ వెల్ఫేర్ చిట్యాల్ జెడ్పిహెచ్ఎస్ గొల్లబుద్ధారం, జడ్పిహెచ్ఎస్ చెల్పూర్ పాఠశాలలోని మొత్తం 275 మంది విద్యార్థిని విద్యార్థులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆశ్రమ హైస్కూల్ బాలికల పాఠశాలలో గురువారం జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్స్ భూమి యొక్క నాణ్యతను భూమిలో ఉన్న పొటాషియం, కాల్షియం ఫాస్పరస్, ఐరన్ , కార్బన్. మరియు భూమిలో ఉన్న ఆమ్లత్వము , ఎలక్ట్రో కండక్టివిటీ మొదలగు పదార్థాలు ఏ మోతాదులో ఉన్నాయో తెలుసుకునే విధంగా విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా పరీక్షలు చేసి చూపించడం జరిగింది. భూమిలో పెరిగిపోతున్నటువంటి కాలుష్యమును, బారలోహాలను ఎలా తగ్గించాలి, భూమికి మంచి పోషక విలువలు ఏ విధంగా అందించాలి మొదలగు అంశాలను ప్రయోగపూర్వకంగా చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ బాబూరావు, జిల్లా సైన్స్ అధికారి బి. స్వామి, త్రివేణి, రాజ్, వివిధ పాఠశాలల సైన్స్ టీచర్స్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొ. జయశంకర్ 92వ జయంతి వేడుకలు.



**ప్రొ. జయశంకర్ ఆశయాలు విద్యార్థులకు ఆదర్శం. ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల.**

**నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 6**

.ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొ. జయశంకర్ పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన మేధోబలం, సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్. కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సార్ సేవలను గుర్తు చేశారు. మూడు దశల తెలంగాణ ఉద్యమంలో ఆయన అందించిన మేధోపరమైన తోడ్పాటు, ఉద్యమానికి ఇచ్చిన దిశానిర్దేశం గురించి విద్యార్థులకు వివరించారు. జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డా. కె. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. ఎం. రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. డి. సంధ్య, అధ్యాపకులు ఆర్. మాధవి, డా. బి. గాయత్రి, వి. శ్రీనివాస్, డా. ఆనందరావు, బి. రమేశ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం




**తొర్రూరు, ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి):**

బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం ఆధ్వర్యంలో జయంతి వేడుకలుతొర్రూరు, ఆగస్టు 6: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నారు. తొర్రూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ కార్యదర్శి టి సైదులు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన త్యాగాలు, ఉద్యమానికి అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, విలువలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు . నంతరం బార్ అసోసియేషన్ సభ్యత్వాన్ని నేలకొండ పూజితకు అందజేశారు. జయశంకర్ ఆశయాల సాధనకు సమాజంలోని ప్రతి వర్గం కృషి చేయాలని, తెలంగాణ అభివృద్ధికి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ అసోసియేషన్ అధ్యక్షుడు వి. వెంకటరత్నం, కార్యదర్శి టి. సైదులు, ఏజీపీ లింగాల శ్రీనివాస్, ట్రెజరర్ టి. కృపావతి, ఈసీ సభ్యులు జి. విజయ, బి. కుమార్, సీనియర్ న్యాయవాదులు వి. మహేష్, సి.హెచ్. వెంకటేశ్వర్లు, పి. ఏకాంబరం, న్యాయవాదులు పి. శ్రీధర్, టి. గౌస్, బి. చంద్రయ్య, డి. రాజేశ్వరి, పి. శ్రీకాంత్, గురు వేణు, బి. ప్రతాప్ తదితరులు, కోర్టు కానిస్టేబుళ్లు. పాల్గొని జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం



రోగులకు అందుతున్నది అరకొర వైద్యం

కల్లూరు,
ఆగస్ట్ 6 (వుదయం ప్రతినిధి)

కల్లూరులోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (CHC)లో రోగుల పరిస్థితి దయనీయంగా మారింది. కనీస వైద్య సదుపాయాలు లేకపోగా, వైద్యుల నిర్లక్ష్యం కారణంగా రోగులు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆసుపత్రికి వస్తున్న వారికి సమయానికి వైద్యం అందకపోవడం, తీవ్రమైన నిర్లక్ష్యం వెరసి ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

వైద్యులు లేని వేళ, నిత్యం సమస్యలే:ప్రతి నిత్యం వందలాది మంది రోగులు కల్లూరు, పరిసర ప్రాంతాల నుండి ఈ ఆసుపత్రికి చికిత్స కోసం తరలి వస్తుంటారు. అయితే, ఉదయం ఆసుపత్రి ప్రారంభ వేళల్లో చాలామంది వైద్యులు విధులకు గైర్హాజరవుతున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రోగులు గంటల తరబడి వేచి చూసినా, కనీసం పరీక్షించేవారు కూడా ఉండటం లేదు. అత్యవసర కేసులను కూడా వెంటనే పట్టించుకోకుండా, సీనియర్ వైద్యులు ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులను చూడటం జరుగుతుందనే ఆరోపణలు వినవస్తున్నాయి. దీంతో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళలేని పేద రోగులకు దిక్కు తోచని పరిస్థితి నెలకొంది.మందుల కొరత, కనీస సదుపాయాలు లేవు. ఇక ఆసుపత్రి లోపలికి వెళ్తే, అక్కడ కూడా పరిస్థితి అద్వాన్నంగా ఉంది. ప్రధానంగా సీజనల్ వ్యాధులు జ్వరం, దగ్గు వంటి సాధారణ జబ్బులకు అవసరమైన మందులు ఆసుపత్రిలో అందుబాటులో లేవు. డాక్టర్లు రాసిన మందులను రోగులు బయట డబ్బులు పెట్టి కొనాల్సిన దుస్థితి. రోగుల కోసం ఆసుపత్రికి కేటాయించిన ప్రభుత్వ మందులు, రసాయనాలు ఎక్కడికి వెళ్తున్నాయో అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవస్థ కూడా సరిగా లేదని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని రోగులు వాపోతున్నారు.క్షేత్రస్థాయిలో పరిస్థితులుగత కొద్ది రోజులుగా ఈ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య రోజు రోజుకూ తగ్గుతుండటం గమనార్హం. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి గతంలో ఎంతో మంచి పేరు ఉండేది. కానీ, ప్రస్తుత వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఆసుపత్రి పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుంది. రోగులను చూసి బయటకు వచ్చిన తరువాత వారు పడే వేదన వర్ణనాతీతంగా ఉంటుంది. స్పందిస్తారా? ప్రభుత్వ నిధులతో నిర్వహించబడుతున్న ఈ ఆసుపత్రి ఇలా రోగులకు అందుబాటులో లేకుండా పోవడం శోచనీయం. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ జాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు వెంటనే కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాల్సిన అవసరం ఉంది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకుని, ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో బీఎల్ఏలకు ఘన సత్కారం



అశ్వారావుపేట
ఆగస్టు 6, వుదయం ప్రతినిధి:

అశ్వారావుపేట బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ నాయకత్వం అడుగులు వేస్తోంది. ఓటరు జాబితా సంబంధిత కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ అధిక శాతం పనులు పూర్తి చేసిన సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) జుజ్జారపు రాంబాబు, వేలేటి పార్వతి ,తగరం జగన్నాథం తదితరులకు పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఈ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బీఎల్ఏలను అభినందించి వారి సేవలను గుర్తించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీఎల్ఏల పాత్ర కీలకమని నాయకులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంతో పాటు రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేలా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాయని నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణ రావు, యూఎస్ ప్రకాష్ రావు సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, సంకా ప్రసాద్, నారం రాజశేఖర్, కలపాల బాబురావు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పై గరం అయిన తెలంగాణ జమీయత్ ఉలేమా ఎ హింద్



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ ఖాస్మీ

నల్గొండ జిల్లా
వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 6

నల్గొండ, ఆగస్టు 6 : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జమియత్ ఉలేమా ఎ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ ఖాస్మీ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దారుల్ ఉలూమ్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు మైనార్టీల పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న సర్కార్ వెంటనే తమ తీరును మార్చుకోవాలి మైనారిటీల హామీలు అమలు చేయాలిఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

జమియత్ ఉలేమా తెలంగాణ డిమాండ్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిన మైనారిటీ సంక్షేమ హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. ఆనాటి హామీలను నెరవేర్చకుండా మైనారిటీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఎద్దేవా చేశారు. మైనారిటీ ఉప ప్రణాళికను అమలు చేసి, మైనారిటీల కోసం ప్రకటించిన రూ.4,000 కోట్ల బడ్జెట్‌ను పారదర్శకంగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఇమామ్‌లు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచి సకాలంలో చెల్లించడంతో పాటు, వక్ఫ్ ఆస్తుల రక్షణకు కఠిన చర్యలు తీసుకుని వక్ఫ్ బోర్డును బలోపేతం చేయాలని కోరారు. ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి, ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా సహాయం, కోచింగ్, హాస్టల్ సౌకర్యాలు, రాయితీ రుణాలను పునరుద్ధరించాలని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేక ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలన్నీ విడుదల చేసి కళాశాలలకు నిధులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలేమా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా మఖ్దూమ్, గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా అక్బర్ ఖాన్, జిల్లా కార్యదర్శి హాఫిజ్ ఫుర్కాన్, ముఫ్తీ రియాజ్, మౌలానా జుబైర్, మౌలానా హుస్సేన్, మౌలానా సామీ, ముఫ్తీ ఉమర్, హాఫిజ్ మతీన్, ముఫ్తీ సోహైబ్, హాఫిజ్ హబీబ్, మౌలానా ఫిరాసత్, ఫైసల్, ముఫ్తీ ఘౌస్, హాఫిజ్ షంషుద్దీన్, ముఫ్తీ కలీమ్, మౌలానా అతా ఉర్ రహ్మాన్, మౌలానా ఫారూక్, జానీ, బాబా తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సిద్ధాంతకర్త, స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి



శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ జిల్లా
వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 6

నల్లగొండ జిల్లా శాసనసభ భవనం మెంబర్స్ లాంజ్ లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ గారు, రాష్ట్ర మంత్రి అజాహరుద్దీన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు మరియు కౌన్సిల్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, అధికారులు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవించి , తన జీవితాన్ని తెలంగాణ సాధన కోసం త్యాగం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు

# డ్రైవర్లకు ఆరోగ్య బీమా తప్పనిసరి



సూర్యాపేట ఫోర్ వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని పాపయ్య గౌడ్

సూర్యాపేట,
ఆగష్టు 6:వుదయం ప్రతినిధి

వాహన డ్రైవర్లు తమ కుటుంబాల ఆర్థిక భరోసా కోసం తప్పనిసరిగా ఆరోగ్య బీమా చేసుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆర్ డి ఆర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.కాసాని పాపయ్య గౌడ్ ఏకగ్రీవ ఎన్నికఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ ఆర్ డి ఆర్ టూర్స్ అండ్ ట్రావెల్స్, ఫోర్ వీలర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కాసాని పాపయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందు దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జంగం మహేష్ ను సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడంతో సర్వోత్తమ్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు."భద్రతే మా ధ్యేయం"సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డ్రైవర్లు తమ భవిష్యత్తు, కుటుంబ సంక్షేమం దృష్ట్యా ప్రమాద బీమా, ఆరోగ్య బీమాతో పాటు ప్రత్యేక వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నేర్పిన క్రమశిక్షణను పాటిస్తూ సూర్యాపేట ఫోర్ వీలర్ డ్రైవర్స్ యూనియన్ కు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు . యూనియన్ సభ్యులందరూ ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, అధ్యక్ష కార్యదర్శులు పారదర్శక పాలన అందించాలన్నారు. కష్టపడి పనిచేసే కార్మికుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, చంచల నిఖిల్ నాయుడు, ఫోర్ వీలర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు షారుఖ్, ఐ ఎన్ టి యు సి క్యాబ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుల ఉపేందర్, ఎల్బీ నగర్ అధ్యక్షుడు జానీ, డ్రైవర్స్ సంఘ ఉపాధ్యక్షుడు డీజే టిల్లు తో పాటు కాంగ్రెస్ నాయకులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయశంకర్ సేవలు మరువలేనివి: సుధీర్



కోదాడ ఆగస్టు 6(వుదయం)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వేపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతకర్తగా నిలిచి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమనేబోయిన వీరబాబు, మనెమ్మ, మార్కెట్ కమిటీ సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి



నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

నల్గొండ జిల్లా
వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 6

నల్లగొండ జిల్లా మున్సిపల్ కార్యాలయం పక్కన గల విగ్రహానికినల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీనాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సిద్ధి కొరకు.. తాను విద్యార్థిగా ఉన్నప్పటినుండే అహర్నిశలు కృషి చేసినారని, వారు చూపిన మార్గం, సిద్ధాంతాల వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, ఉద్యమ కాలంలో కేసీఆర్ కు వెన్నుదన్ను గా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధనకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించారని కొనియాడారు. అలాంటి జయశంకర్ పట్ల నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానకరంగా ప్రవర్తిస్తుందని, నల్లగొండలోని వారి విగ్రహానికి , అలంకరణ చేసి దండలు వేసే పరిస్థితి కూడా లేకపోయిందని వారు ఘాటు గా విమర్శించారు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ పాలన కొనసాగిస్తుందని, ఏ ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో ఆ ఆశయాలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ గుండె వెంకటేశ్వర్లు.. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్ రావు లోడంగి గోవర్ధన్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి సిరిగిరి వెంకట్ రెడ్డి అయితగోని యాదయ్య,మారగొని గణేష్, దొడ్డి రమేష్, బాణావత్ దీప్లా,రత్నగిరి శ్రీనివాస్, గోపగోని స్వాతి రాజశేఖర్, సింగం లక్ష్మి, దండంపెల్లి సత్తయ్య, భాషపాక హరికృష్ణ కౌకూరు వీరాచారి కన్నారావు, కందుల లక్ష్మయ్య,కంకణాల వెంకటరెడ్డి, వజ్జ శ్రీనివాస్, తంగేళ్లపల్లి రవీంద్ర చారి శాగటి రాములు తదితరులు పాల్గొన్నారు

# భావితరాలకు జయశంకర్ ఆశయాలు చాటాలి

యదాద్రి భువనగిరి

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజి రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పుస్తక దానం చేసిన స్వర్ణభారతి ట్రస్ట్




కోదాడ ఆగస్టు 6(వుదయం)

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందించే లక్ష్యంతో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "పుస్తక దానం - మహాదానం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ యువ నాయకులు చీదేళ్ల శ్రీనివాసరావు-నాగలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల చదువుకు చేయూతనివ్వడం సమాజానికి చేసే గొప్ప సేవ అని పేర్కొన్నారు. చిన్నారులను ఆశీర్వదిస్తూ, వారు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వర్ణభారతి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ వెంపటి వెంకటరమణ, ట్రస్ట్ సెక్రటరీ జనరల్ చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, దేవరశెట్టి శంకరరావు, చిట్టిప్రోలు నారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంకులయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతలు శ్రీనివాసరావు నాగలక్ష్మి దంపతులను ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళి



- రిటైర్డ్ ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య.

చిలుకూరు
ఆగస్టు 06:(వుదయం)

తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాల యందు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య హాజరై జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో జీవితమంతా తెలంగాణ హక్కుల కోసం నీళ్లు నిధులు నియామకాల కోసం అంకిత భావంతో పోరాడని మనం వారి స్ఫూర్తిని అందిపుచ్చుకొని రాబోయే తెలంగాణ హక్కుల కోసం నీళ్లనిధులు నియామకాల అంకిత భావంతో పోరాడని మనం వారి స్ఫూర్తిని అందిపుచ్చుకొని రాబోయే తరాలకు మరింత స్ఫూర్తిదాయకమైన తెలంగాణ ఫలాలను అందించడం కోసం వారి ఆసియా సంకల్పం కోసం కంకణ బద్ధులై ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారావు,కోదండ రామయ్య , కైలాస్ వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి ,కస్తూరి అప్పారావు,జానిమియా,రవికుమార్,వెంకటేశ్వర్లు,అమిదాబి,సత్యం, శాంసంగ్ మొదలగువారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.

# నల్గొండలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



నల్గొండ జిల్లా బీసీ సంఘాల నాయకులు

నల్గొండ, జిల్లా
వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 6

నల్గొండ జిల్లా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను నల్గొండ మున్సిపల్ పార్క్ ఎదుట ఉన్న ఆయన విగ్రహం వద్ద శ్రీ చక్రహరి రామరాజు 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా చక్రహరి రామరాజు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని, ఆయన దీర్ఘకాలిక స్వప్నమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. జయశంకర్ సార్ లేకపోయి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించేది కాదని పేర్కొన్నారుప్రస్తుతం తెలంగాణలో సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని, రాష్ట్రం సంపన్న వర్గాలకు మాత్రమే ఆశ్రయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి, వారిని గౌరవప్రదంగా సత్కరించాలని డిమాండ్ చేశారుఅలాగే రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేశవరావు కమిటీని ఆలస్యం చేయకుండా వెంటనే నిర్ణయాలు తీసుకొని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో నల్ల సోమ మల్లన్న, కేశబోయిన శంకర్ ముదిరాజ్, వాడపల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు